# ఆ రాత్రి

## సలీం

"టు హెల్ విత్ ది బస్"

కోపాన్ని, అసహనాన్ని పళ్ళ బిగువున ఆపుకుంటూ అరడజనోసారి తిట్టుకుంది రమణి.

బస్ మధ్యలో ఆగిపోయి రెండు గంటలు దాటింది.

"మేజర్ రిపేరు వచ్చినట్లుంది. ఇంకో గంటైనా పట్టుందట" ప్రయాణికుల్లోంచి ఎవరో అంటున్నారు.

టైం చూసుకుంది. ఆరు కావడానికింకా ఐదు నిమిషాలుంది. షెడ్యూల్ ప్రకారం ఈ టయానికి బస్ భీమ్లి చేరుకోవాలి. ప్చ్... బ్లడీ బస్... కసిగా తిట్టుకుంది రమణి.

ఇంట్లోవాళ్ళు వద్దంటున్నా మొండిగా బయలుదేరినందుకు ఇపుడు రిపెంట్ అవ్వాల్సి వస్తోంది. "డామ్ మై ఇడియాటిక్ ఐడియాస్" హైహీల్స్ ఉన్న కాలిని బలంగా నేలకేసి కొట్టి కసిగా అనుకుంది.

భీమ్లిలో వున్న తన పిన్ని ఇంటికి వెళ్ళాలన్న నిర్ణయం తీసుకున్న మరుక్షణం పట్టుదల — ఎవరు ఆపినా, ఏం జరిగినా వెళ్ళాల్సిందేనని. అమ్మ చెబుతూనే వుంది బాబాయికి టెలిగ్రాం ఇచ్చి వెళ్ళమని. తనకేమో పిన్నిని సర్ప్రయిజ్ చేయాలని. హౌ సిల్లీ అండ్ హౌ చైల్డిష్...

ఆకాశం ఉరిమింది. ఉలికిపడి తలెత్తి చూసింది. దట్టంగా మేఘాలు... తన ఆలోచనల్లో గమనించనే లేదు. చుట్టూ చీకటి అల్లుకోవడం.

అందమైన మొహంలో భయం ఉరుములా, మెరుపులా.

కాలేజీలో ఫైనలియర్ స్టూడెంట్స్‌లో బ్యూటీక్వీన్‌గా, డేర్‌డెవిల్‌గా పిలవబడే రమణి, అడ్వెంచర్స్ అంటే ఇష్టపడే రమణి మరుక్షణం తనను తాను సంబాళించుకుంది.

అన్నీ సవ్యంగా జరిగివుంటే చీకటి పడేలోపల తను పిన్నివాళ్ళింట్లో వుండివుండేది. తన కజిన్స్‌తో అల్లరిగా మాట్లాడుతూ తన కాలేజీ కబుర్లు మిర్చి మసాలా కూరి తినిపిస్తూ

ఈ బస్‌తప్ప మరో డైరెక్ట్ బస్ లేదు భీమ్లివరకు వెళ్ళడానికి. మిగతా బస్‌లన్నీ తగరపువలస వరకు వెళ్తాయి. అక్కడ దిగితే మరో ఆరేడు కిలోమీటర్లు. రిక్షాలు వ్యానులు వుంటాయి బోల్డు.

ఆకలిగా అన్పించింది. టైం చూసుకుంది. ఏడు దాటింది. 'మైగాడ్'

తను కూచున్నచోటునుండి బస్‌దగ్గర జనం గుమికూడి పెద్దగా మాట్లాడడం విన్పిస్తోంది.

రమణి లేచి బస్ దగ్గరికి నడిచింది.

కొంతమంది ప్యాసింజర్స్ బస్ వాళ్ళతో పోట్లాడుతున్నారు. ఇప్పుడప్పుడే బస్ బాగుపడే నమ్మకంలేదుట. ఏదైనా మరో బస్ వస్తే పంపిస్తారుట. ఆ పని ముందే చేసి వుండొచ్చుగా ఇడియట్స్.

రమణి ప్యాసింజర్స్‌ని కళ్ళతోనే లెక్కపెట్టుకుంది. ఓ పదిమంది వుంటారు అంతే. అంటే చాలామంది మధ్య స్టాప్స్‌లో దిగిపోయారు. ఈ పదిమందిలో భీమ్లివరకు వెళ్ళేవారు ఎంతమంది వుంటారో. మొదట వాకబు చేద్దామనుకుంది. ఆ తర్వాత వద్దని మానుకుంది. ఎంతమంది వస్తే తనకేం. తనేం పిరికిది కాదుగా ఎవరో తోడు వుండాలనుకోవడానికి.

ఏదో బస్ వస్తోంది. కండక్టర్, డ్రైవర్, కొంతమంది ప్యాసింజర్లు దాన్ని ఆపడానికి రోడ్డుపైకి వెళ్ళారు. బస్ ఆగింది. అది విశాఖపట్నం వెళ్తున్న బస్. అందరితోపాటు తనూ ఎక్కింది ఎయిర్‌బ్యాగ్ భుజానికి తగిలించుకుని. టైం ఏడు నలభై దాటింది.

బస్ కదిలిన పావు గంటకల్లా వర్షం ప్రారంభమైంది.

రమణి కిటికీలోంచి వర్షం చూస్తూ ఎంజాయ్ చేస్తోంది. తనకెంత ఇష్టమో వర్షంలో తడవడమంటే.

సముద్రపు ఒడ్డున — వెన్నెట్లో మెరిసే ఇసుకరేణువుల సోయగాల్ని చూడడం, ఉవ్వెత్తున ఎగిసిన కెరటం పైనా నాట్యమాడే తుంపర్లుపడే ఆరాటం గమనించడం ఎంత బావుంటుందో.

ఉధృతంగా వీచిన గాలికి రమణి ఒక్కసారిగా తడిసిపోయింది. డామిట్ బైట భోరుమని వర్షం పడ్తోంది. దానికితోడు గాలి బలంగా వీస్తోంది. 'సైక్లోనేమో' ఎవరో పక్కవాళ్ళతో అంటున్నారు.

తగరపువలస వచ్చేసింది.

బ్యాగ్ తీసుకుని రమణి దిగి అందరితోపాటు పరిగెత్తింది బస్‌షెల్టర్‌వైపు. ఒకే ఒక స్ట్రీట్‌లైట్ కాంతిలో పక్కన వున్న వ్యక్తులుకూడా మసగ్గా కన్పిస్తున్నారు. ఆ వెలుతురులోనే టైం చూసుకుంది. రమణి. ఎనిమిది యాభై.

కొద్దిగా చలిగా వుంది. వళ్ళంతా పూర్తిగా తడిసిపోయింది. మరలా ఆకలి గుర్తుకొచ్చింది. లోపల కడుపులో భగభగ మండుతున్నట్లు.

వర్షం కుండపోతగా పడ్తోంది. షెల్టర్‌లోని ఒక్కొక్కరు వెళ్ళిపోతున్నారు. వర్షంలో తడుస్తూ... తగరపువలసవైపుకు.

రమణి దృష్టిసాగినంతగా పరికించి చూసింది. దగ్గర్లో వ్యానులుగానీ రిక్షాలుగానీ లేవు.

షెల్టర్ అంతా చూసింది. అందరూ వెళ్ళిపోయినట్లున్నారు. తనూ, దూరంగా నిలబడి ఎత్తుగా ధృడంగా ఉన్న ఓ వ్యక్తి మసక వెల్తురులో అతని ముఖం క్రూరంగా కన్పించింది.

రమణికి కొద్దిగా భయం వేసింది. చుట్టూ చీకటి. ఎడతెరిపిలేని వర్షం. షెల్టర్‌లో తనూ, అతనూ చుట్టుపక్కల మనుష్య సంచారంకూడా లేదు. అతనేమైనా చేస్తే... అతను అందరితోపాటు ఎందుకు వెళ్ళలేదో... కావాలని వుండిపోయాడా...

ఆ ఆలోచన రాగానే వళ్ళు జలదరించింది. మరోసారి అతనివైపు పరిశీలనగా చూసింది. మనిషి నల్లగా ఎత్తుగా వున్నాడు. మొలకు చుట్టుకున్న చిన్న గుడ్డ తప్ప వంటిమీద ఏ ఆచ్ఛాదనా లేదు. బెస్త యువకుడిలా వున్నాడు మొరటుగా, అసహ్యంగా.

అతను తనవైపే చూస్తున్నాడు నిశ్శబ్దంగా. పొంచివున్న పులి ఒంటరిగా వున్న లేడిపిల్లవైపు చూసినట్లు.

అకస్మాత్తుగా కరెంటు పోయింది. అంతా గాఢాంధకారం. అతను తనవైపుకే వస్తున్నాడు.

అయిపోయింది. అంతా అయిపోయింది. ఇప్పుడు అరిచి గీపెట్టినా వినే నాథుడే లేడు. అతను తన పశువాంఛ తీర్చుకోవడానికేవస్తున్నాడు.

అతను దగ్గరకు వచ్చి నిలబడ్డాడు.

రమణి కళ్ళనిండా భయంతో అతనివైపు చూసింది.

"భీమ్లి వెళ్ళాలా?"

సమాధానం చెప్పలేదు రమణి. అతని ఎర్రటి నిప్పు కణికల్లాంటి కళ్ళవేపే చూస్తోంది. అబ్బ ఎంత క్రూరంగా వున్నాయో కళ్ళు, ఆ గొంతుకూడా కర్కశంగా.

"వర్షం తగ్గేట్టు లేదు. నేను భీమ్లికే వెళ్తున్నాను. నాతోపాటు రండి"

అతను సమాధానంకోసం ఆగకుండా రోడ్డుమీదికెళ్ళిపోయాడు.

రమణి శిలాప్రతిమలా అచేతనంగా అక్కడే నిలబడిపోయింది.

అతను నడుస్తున్నవాడల్లా ఆగి వెనక్కి తిరిగి చూశాడు. రమణి కదలలేదు. వేగంగా వెనక్కి తిరిగివచ్చాడు. రమణి వణికిపోతోంది. ఇప్పుడు తనని బలవంతంగా లాక్కెళ్ళిపోతాడేమో. తనని తాకి,

**తను ఎన్ని సినిమాల్లో చూడలేదు? ఎన్ని కథల్లో చదవలేదు? ఈ వర్షపు రాత్రిళ్ళు ఒంటరి ఆడదాన్ని దోచుకోవడం, తనెంత అసహాయమైన స్థితిలో వుందో! అతని అధీనంలో, అతనికి ఆమే బందీగా బానిసగా...**




రెచ్చిపోయి బలాత్కరిస్తాడేమో. భగవాన్... ఎంతటి శిక్ష... ఓ క్షణం కళ్ళు మూసుకుంది.

కళ్ళు తెరిచి చూసేటప్పటికి అతను తన ఎయిర్ బ్యాగ్ భుజానికి తగిలించుకుని రోడ్డుమీదికెళ్ళిపోయాడు. కొంతదూరం వెళ్ళి ఆగి వెనుదిరిగి రమణివైపు చూశాడు డ్రాకులా సినిమాలో క్రిస్టఫర్ లీ చూపులా — ఆ చీకట్లో కూడా అగ్నిశిఖల్లామండుతున్న కళ్ళతో — ఆ చూపుల్లోని శక్తికి వశీభూతురాలై నిద్రలో నడిచినట్టు బైటికి నడిచింది రమణి. ఒక్కసారిగా బిందెల్తో నీళ్ళు కుమ్మరించినట్టు వళ్ళంతా తడిచిపోయింది. అసంకల్పితంగా అతనివైపుకు పరుగెత్తింది. అతని విశాలమైన శరీరం ఛత్రఛాయలా జల్లునుంచి కొంత కాపాడుతోంది.

అతను నిశ్శబ్దంగా నడుస్తున్నాడు. అతనివెనుక భయంభయంగా రమణి నడుస్తోంది. 'కసాయివాడివెంట నడిచే గొర్రెపిల్లలా' అనుకుంది రమణి.

గాలి ఉధృతంగా వీచినప్పుడల్లా రమణి శరీరం అతని వీపుకు బలంగా అతుక్కుని పోతోంది. అలా జరిగినప్పుడల్లా రమణి భయం. అతను తనని బలమైన చేతుల్తో తనని అలానే చుట్టేసి హత్తుకుని అక్కడే...

తను ఎన్ని సినిమాల్లో చూడలేదు. ఎన్ని కథల్లో చదవలేదు. ఈ వర్షపురాత్రుళ్ళు ఒంటరి ఆడదాన్ని దోచుకోవడం. తనెంత అసహాయమైన స్థితిలో వుందో. అతని అధీనంలో, అతనికి బందీగా, అతనికే బానిసగా.

ఓ మెరుపు మెరిసింది. నల్లరాతివిగ్రహంలా కదుల్తున్న అతని శరీరం కోరికతో జ్వలిస్తున్నట్టు కన్పించింది రమణికి. ఆ కళ్ళలో కామం... అతను సమయంకోసం వేచి చూస్తున్నాడేమో... ఇప్పటికే చాలా దూరం నడిచినట్లువుంది.అలసట — నీరసం — ఆకలి.....కాళ్ళు లాగేస్తున్నాయి. తోసేస్తున్న గాలిని తట్టుకుని నడవడం చాలా శ్రమగావుంది.

"కొద్దిసేపు కూచుంటారా?"

ఉలికిపడి తలెత్తి చూసింది. ఆ చీకట్లో అతని కళ్ళు టార్చిలైట్లలా తనవైపు ఫోకస్ అయి వున్నాయి. కాదు కాదు తన గుండెల్ని తడుముతున్నాయి. చుట్టూ పరికించింది. కొద్దిదూరంలో మసగ్గా ఓ ఇల్లు కనిపిస్తోంది.

"అక్కడ కూచుందాం"

అతను ముందుకు నడిచాడు.

ఆ ఇల్లు పాడుపడిపోయిన సత్రంలా వుంది. ఒకే ఒక గది. పెంకులన్నీ ఊడిపోయి గోడ శిథిలమైపోయి...

ఆ గది చూడగానే రమణికి అర్థమైపోయింది. అతను ఇంతవరకూ ఏమీ చేయకుండా ఎందుకు వేచివున్నాడో . ఇదీ అతని ప్లానే ఇక్కడ పాడుపడిన ఇల్లుందని అతనికి తెల్సు. అందుకే అందుకే... ఇప్పుడూ తనూ ఈ గదిలా శిథిలమైపోబోతోంది. పాడుపడిపోతుంది. వల్చర్ ఈజ్ ఏ పేషంట్ బర్డ్. ఇతనూ వల్చర్‌లాంటివాడే. ఇప్పుడు తన రక్తమాంసాలతో విందుచేసుకుంటాడు. ఆ **తర్వాత**... ఆ తర్వాత... తన మెడపిసికి... భయంతో తన మెడపైన చేతులు వేసుకుంది. మెడలోని నక్లెస్,

బంగారు గొలుసు చేతికి తగిలాయి. అమ్మో దాదాపు పదివేల విలువైన బంగారం. దీనికోసమైనా తనని చంపేస్తాడు. కళ్ళలో నీళ్ళు ఉబికాయి రమణికి. వెక్కిళ్ళు తోసుకువస్తున్నాయి. ఎంత బలవంతంగా ఆపుకుందామన్నా ఆగడంలేదు.

''కూచోండి''

కొద్దిగా పొడిగా వున్న ప్రదేశాన్ని శుభ్రంచేసి ఘుట్టూ వెతికి ఓ రాయి తీసుకొచ్చి అక్కడవేసి చెప్పాడతను. రమణి ఆ రాతిమీద కూచుంది. అతను చెప్పింది వెంటనే చేయకపోతే చంపేస్తాడేమోనన్న భయం. కన్నీళ్ళు చెంపలమీంచి జారిపోతున్నాయి. ఇక ఈ టెన్షన్ భరించలేదు తను. ఈ బాధనీ, ఈ టార్చర్‌నీ సహించే ఓపికలేదు తనలో. తనని రేప్‌చేసి తననగలు దోచుకుని, తనని చంపేయడం ఖాయం. తన జీవితం ఎంత విషాదంగా ముగుస్తుందీ? మోకాళ్ళలో మొఖందాచుకుని బోరుమని ఏడ్చేసింది.

అలా ఎంతసేపు ఏడుస్తూ కూచుందో తలెత్తేసరికి అతను ఆ గదిలో లేదు. ఒక్కసారిగా ఆ పాడుపడిన ఇంట్లో చీకటిలో చిక్కుకున్న ఒంటరితనం భయపెట్టింది. ఒక్క వుదుటున బైటకు పరుగెత్తింది. బైట అతను నిలబడివున్నాడు. వర్షంలో తడుస్తున్న నిటారైన స్తంభంలా, దేనికీ చలించని బలమైన గోడలా.

అలికిడికి తలతిప్పి చూసి 'పోదామా?' అన్నాడు. సమాధానంకోసం ఆగకుండా ముందుకు నడిచాడు.

ఆశ్చర్యం, ఆనందంలో తలమునకలవుతూ అక్కడే ఆగిపోయిన రమణి స్పృహలోకి వచ్చి పరుగెత్తింది అతని చాటుకి.

ఏదో బరువు దిగిపోయినట్లు మనసు ఉల్లాసంగా ఉందిప్పుడు. వర్షంలో ఇలా తడుస్తూ గాలికి పళ్ళు జివ్వుమని లాగుతోంటే ముడుచుకుపోతూ నడవడం ఎంత బావుందో...

అతనికి దగ్గరగా ఒదిగి ఒదిగి నడుస్తోంది రమణి.

దృఢంగా, బలంగావున్న అతని వీపుకు బాగా తడిసిన, ఎత్తయిన తన వక్షం తగిలినప్పుడల్లా శరీరంలో విద్యుత్ ప్రవహించినట్లు వేడి ఆవిర్లు వస్తున్నాయి. గాలి ఊపుకు అతన్ని గట్టిగా హత్తుకుపోయింది. అతని వీపుకీ తన శరీరానికీ మధ్య నలిగిపోతున్న తన యౌవన సంపద.

తలెత్తి అతనివైపు చూసింది. అతని కళ్ళు ఎర్రగా మండుతున్నాయి. అతనుమాత్రం అచలం చలిస్తున్నట్లుగా నిర్వికారంగా నడుస్తున్నాడు.

అలనాటి రోమన్ రాకుమారుడిలా హుందాగా నడుస్తున్నాడు.

ఒకనాటి బానిసల నాయకుడు స్పార్టకస్ గుర్తొచ్చాడు రమణికి.

బట్టలు వేసుకున్నా కళ్ళలో కామం, శరీరంలో నగ్నత్వం నింపుకున్న రాణుల ఆనందంకోసం అనచ్ఛాదితమైన శరీరంతో గోదాలోకి దిగి పోరాడిన నీగ్రో బానిస యువకుడిలా —

ఎక్కడో పిడుగుపడింది. రమణి భయపడకుండా అతని బలమైన చేయి ఆమెను దగ్గరకు హత్తుకుంది. గువ్వలా ఒదిగిపోయింది రమణి. ఎంత హాయిగా వుంది. శరీరం కంపిస్తోంది. కళ్ళు జ్వలిస్తున్నాయి కోరికతో.

నిద్రలో ఉలికిపడిన పసిపిల్లను తల్లి గుండెలకు హత్తుకుని బుజ్జగించినట్లు అతనురమణి వీపుమీద భయపడాల్సిన అవసరంలేదన్నట్లు కొద్దిగా తట్టి వదిలేశాడు.

రమణిలో చిరాకు, అసహనం. తను చదివిన సెక్స్ పుస్తకాల్లోని విషయాలన్నీ గుర్తొస్తున్నాయి. హెరాల్డ్ రాబిన్స్‌నవలల్లోని నాయికానాయకులు గుర్తొస్తున్నారు. తను, తన ఫ్రెండ్ రాధిక కలిసి వాళ్ళింట్లో దొంగచాటుగా వేసుకుని చూసిన బ్లూఫిలిం గుర్తుకొచ్చింది. ఇప్పుడు చలిగా లేదు రమణికి. ఒళ్ళు కాలుతోంది. ఒంటికి చుట్టుకున్న చిక్క ఎలక్ట్రిక్ వైర్‌తో అల్లినట్టు అన్పిస్తోంది.

అతనికి మరీ దగ్గరగా జరిగింది. వక్షం గుచ్చుకునేలా అతని ముఖంలోకి చూసింది. ఏ రకమైన వికారం లేకుండా నిశ్చలంగా ఉన్నాడతను.

అతని ప్రక్కన నడుస్తూ అతని భుజానికి తల ఆనించింది. అతని చేయి పిరుదుల దగ్గర తగుల్తుంది.

అతను ఇవేమీ పట్టించుకోకుండా నడుస్తున్నాడు. ఓ మేనిలా రుషిలా మేరుపర్వతంలా...

మరలా పిడుగుపడితే ఎంత బావుండు అనుకుంది రమణి. అతని కౌగిట్లో మరోసారి ఒదిగిపోతే ఎంతటి హాయి అనుకుంది.



కుక్క

''బాసీ ఎవరండీ'' అనుమానంగా అడిగింది సావిత్రి.

''బాపీయా... అదీ... అదో కుక్క. నిజంగా కుక్కే'' తడబడ్డాడు హరిశ్చంద్రరావు.

''ఓహో... కుక్కా... ఆ కుక్కే 'హాయ్ డార్లింగ్ ఉన్నడా' అంటూ ఇందాక ఫోన్ చేసింది'' చెప్పింది సావిత్రి.

—పద్మశ్రీ (మాణిక్యారం)

అతని చేతిలో తన సుకుమారమైన శరీరం నలిగిపోతే... ఓహ్... అతని శరీరంక్రింద తన శరీరం...

మత్తు ఒక్కసారిగా వదిలినట్టు ఉలిక్కిపడింది రమణి. అదిగో ఊరు. టౌన్... అప్పుడే ఊరొచ్చేసింది. ఈ వర్షం ఇంకా పెండపోతలా పడ్తూనే వుంది. పోతరాజులా అతను నడుస్తూనే వున్నాడు. రమణి వెళ్ళాల్సిన ఇల్లుకూడా వచ్చేసింది. ఎయిర్‌బ్యాగ్ ఇచ్చేసి అక్కడే నిలబడ్డాడతను రోడ్డుమీద.

రమణి తలుపుతట్టింది. అంత అర్ధరాత్రి — ఆ పెనుగాలిలో — ఆ వర్షంలో ఇల్లుచేరుకోగలిగిన ఆనందంకన్నా అవమానం — బాధ — ఆశించినది జరగలేదన్న చిరాకు — నీరసం ఎక్కువగా వున్నాయి.

కొద్దిసేపటి తర్వాత తలుపు తెరుచుకుంది.

రమణి లోపలికెళ్ళబోతూ. రోడ్డువైపు చూసింది. అతను అలానే నిలబడి వున్నాడు నిశ్చలంగా — నిర్వికారంగా.

''ఫూల్'' రమణి లోపలికెళ్ళి బలంగా తలుపులు మూసింది.

* * *

కాలేజీ ఆవరణలో రమణి ఫ్రెండ్స్‌తో నవ్వుతూ, తుళ్ళుతూ కబుర్లు చెప్తోంది. ఆ వర్షరాత్రి జరిగిన అనుభవం గురించి చర్చ జరుగుతోంది.

''నిజంగా అతనేమీ చేయలేదా నిన్ను'' ఓ అమ్మాయి కళ్ళు అరచేయంత వెడల్పు చేసి ఆశ్చర్యంగా అడిగింది.

''పాపం చాలా మంచివాడై వుంటాడు. జంటిల్మన్'' మరో అమ్మాయి కిసుక్కున నవ్వింది.

''నాన్సెన్స్. వాడు డెఫినెట్‌గా ఇంపొటెంట్ అయి వుంటాడు. ఏ హేట్ సచ్ ఫెలోస్'' అసహ్యాన్ని, కోపాన్ని నింపుకుని చెప్పింది రమణి.

